# నవభూమి
## హైదరాబాద్

05 అక్టోబర్,2024 శనివారం | పేజీలు:7

www.epaper.navabhoomi.in




# కొత్త స్పోర్ట్స్ పాలసీ

- అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని తయారు చేయాలి
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం
- 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు

2

**హైదరాబాద్, అక్టోబర్ 4, నవభూమి ప్రతినిధి–** అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దటంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 2036 ఒలింపిక్స్ ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని చెప్పారు. అధికారులు తయారు చేసిన కొత్త స్పోర్ట్ పాలసీ ముసాయిదాపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, క్రీడలు, యువజన అభ్యున్నతి శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం ఈ సమావేశంలో పాల్గొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వివిధ దేశాలు, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను ప్రధానంగా చర్చించారు. వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నెలకొల్పనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్లో నిర్వహించాలన్నారు. ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేసి ఛైర్మన్ను నియమించాలని, యూనివర్సిటీకి స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలని సూచించారు

# అక్కినేని నాగార్జునను
# కఠినంగా శిక్షించాలి

- తమ్మిడికుంటను కబ్జా చేసి వ్యాపారం చేశాడు
- చెరువు పునరుద్ధరణకు ఖర్చును భరించాలి
- మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 4:** హైటెక్ సిటీ ప్రాంతంలోని తమ్మిడికుంటను కబ్జా చేసి 'ఎన్ కన్వెన్షన్' నిర్మించి వ్యాపారం చేసిన సినీ నటుడు అక్కినేని నాగార్జునపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. చెరువును నాగార్జున కబ్జా చేసినట్టు ఇరిగేషన్ అధికారులు ధృవీకరించిన ఆధారాలతో సహా శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మాదాపూర్ పోలీసులు ఫిర్యాదును స్వీకరించినట్టు రశీదు ఇచ్చారు. శిల్పారామం ఎదురుగా గల అయ్యప్ప సొసైటీ ప్రాంతంలోని తమ్మిడికుంట ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ స్థలంలో మూడు ఎకరాల 30 గుంటలు ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించినట్లు ఇరిగేషన్ శాఖ నార్త్ ట్యాంక్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫిబ్రవరి 17, 2021న నివేదిక ఇచ్చారని తెలిపారు. వందల కోట్ల విలువైన చెరువు స్థలాన్ని కబ్జా చేసి రెవెన్యూ, ఇరిగేషన్ చట్టాలను ఉల్లంఘించి పర్యావరణాన్ని విధ్వంసం చేసి వరద ముంపుకు కారకుడైన అక్కినేని నాగార్జున తీవ్ర నేరానికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి చెరువును కబ్జా చేసి అక్రమంగా వ్యాపారం చేసి వందల కోట్లు గడించిన అక్కినేని నాగార్జునపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఫిర్యాదులో కోరారు.



# నకిలీ డాక్యుమెంట్‌తో
# బీఆర్ఎస్ నేత దందా

- మరో నిందితుడు పరారీ
- స్కానర్,ల్యాబ్ టాప్, నాలుగు సేల్ ఫోన్లు,ఫేక్ డ్యాక్యుమెంట్లు స్వాధీనం,
- ప్రధాన సూత్రధారి కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మక్క





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4(నవభూమి ప్రతినిధి)–** నకిలీ డాక్యుమెంట్ తో ఖాళీ స్థలాలను విక్రయిస్తున్న ముఠా ను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు శుక్రవారం డిసి సురేష్ కుమార్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో నకిలీ డాక్యుమెంట్ తో ఖాళీ స్థలాలను ముఠా వివరాలను వేల్లడించారు. ఖాళీ స్థలాలు కనిపిస్తే, చాలు గద్దల్లా వాలిపోతున్న ఈ ముఠా 6 గురు సభ్యులు ముఠా జీడిమెట్ల పియస్ సుభాష్ నగర్ లో స్థల యజమాని సురేష్ కు తెలియకుండ పేక్డెత్సర్టిఫికెట్తో 147ప్లాట్ 200గజాలస్థలంవిక్రయించారు..అసలైన స్థల యజమాని వచ్చి చూడగా చుట్టూ ప్రహరీ నిర్మించి ఉంది.. కబ్జాకు గురైంది భావించి చుట్టు ప్రక్కల విచారించగా స్థానికంగా ఉన్న బిఆర్ యస్ మహిళ అధ్యక్షురాలు పద్మ తన ముఠా తో కలసి కబ్జా చేసినట్లుగా తేలింది.. ఆమె తన అనుచరులతో లాండ్ ఓనర్ ను బెదిరించింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు పోలీసుల దర్యాప్తులో ప్రదాన సూత్రధారి పద్మక్క గా తేల్చి ఆమెను అదుపులోకి తీసుకొని విచారించగా కబ్జాదారు పద్మ పాత నేరస్థుడైన కరుణాకర్ ను సంప్రదించింది..

అతను తన ముఠా సభ్యులయిన నాగిరెడ్డి(49) నాగేంద్ర(25)రవిశంకర్ (38) హరీష్(36) సహాయంతో పేక్ డాక్యుమెంట్లు తయారు చేసి యజమాని డెత్ సర్టిఫికెట్ తో నకిలీ కుమారుడి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తేలింది దీంతో పై 6 గురి ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు..వీరు హయత్ నగర్ , జుబ్లిహిల్స్ ,వైజాక్ ప్రాంతాల్లో పేక్ డాక్యుమెంట్ తయారీ చేసి స్థలాలను కబ్జాకు ప్రయత్నిస్తున్నట్లు గా పోలీసులు గుర్తించి వారి దగ్గర నుండి స్కానర్స్, ఐ రెటీనా మిషన్స్,ల్యాప్ టాప్స్,ఫేక్ డాక్యుమెంట్స్ తో పాటు 4మొబైల్స్ సీజ్ చేసారు.. నిందితులు 6 గురిని రిమాండుకు తరలిస్తున్నామని మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు..

# నేడు ఉద్దెమర్రి ఆలయంలో చండీ హోమం

- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనండి
- చైర్మన్ అడెపు ఉమామహేశ్వరి పిలుపు





**శామీర్‌పేట, అక్టోబర్ 04 (నవభూమి ప్రతినిధి) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఉద్దెమర్రి శ్రీ విష్ణు, శ్రీ శివాలయం ( అక్కన్న మాదన్న దేవాలయం) లో చండీ హోమం జరుపుతున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ అడెపు ఉమామహేశ్వరి తెలిపారు. చండీ హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరని ఆమె మనవి చేశారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని అతి పురాతన మహిమాన్వితమైన ఈ ఆలయంలో శనివారం ఉదయం 11 గంటల నుండి చండీ హవన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. అమ్మవారు ఆది పరాశక్తి అన్న విషయం తెలిసిందే. చండీ మాత ఓ ప్రచండ శక్తి, భూగ్రహంపై మాత్రమే కాకుండా విశ్వాంతరాళాలని అంటిపెట్టుకునే ఉంటుంది. సృష్టి జరగడానికి, అది వృద్ధి చెందడానికి, తిరిగి లయం కావడానికి అవసరమైన శక్తి అంతా అమ్మవారి లోనే ఉంది. అమ్మవారు ఆదిశక్తి, పరాశక్తి, జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీ శక్తి! అందుకే ఆమెకు అంత ప్రాధాన్యం.

లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటి. లోక కల్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్తు సృష్టికి, స్థితికి, లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోంది. చండీ హోమంలో పాల్గొన్న వారికి ఉన్న ఆర్థిక, మానసిక, విద్య, వైద్య లేక వివాహ సంతాన ఇలాంటి ఎన్నో బాధల నుంచి విముక్తి పొందగలుగుతారు. అలాంటి అద్భుతమైనటువంటి చండీ హోమం చేయడం ద్వారా విశేషమైనటువంటి ఫలితాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో పాల్గొన్న కంస్టేటెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా నవభూమి ప్రతినిధి-** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని హైదర్గూడా లోని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ కంస్టేటెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా అధ్యక్షుడు మొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ క్యాడర్ దిశగా బలోపేతం చేయడానికి ఈ సభ్యత్వ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ నిర్వహించిందని అన్నారు 400 మంది చొప్పున డివిజన్ వ్యాప్తంగా 2000 సభ్యత్వాన్ని పార్టీలో చేరడానికి యువకులు సిద్ధంగా ఉన్నారని డివిజన్లో గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మంచి మెజార్టీ అందించారని గుర్తు చేశారు కాబట్టి ఈ సభ్యత్వం ద్వారా పార్టీని నియోజకవర్గంలో భలే ప్రయత్నం చేయడమే లక్ష్యమన్నారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికి చేరువేరని కార్యకర్త కష్టపడి పథకాలను వివరించాలని అన్నారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ గెలవడం ఖాయమని అన్నారు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా అన్యాయము ప్రజలే గమనిస్తున్నారని సూచించారు ఈ కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ అమరేందర్ రెడ్డి సాయి యాదవ్ శంకర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణకు గుర్తింపు తెచ్చేలా కొత్త స్పోర్ట్స్ పాలసీని తయారు

**(1వ) హైదరాబాద్, అక్టోబర్ 4, నవభూమి ప్రతినిధి-** స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. క్రికెట్, హాకీ, ఫుట్బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్ లో పొందుపరిచారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని చెప్పారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలున్నాయని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వాటిని అధునాతనంగా అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రముఖ క్రీడా మైదానాలు, స్టేడియంలు అన్నింటినీ స్పోర్ట్ హబ్ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ లాంటివన్నింటినీ గుర్తించి.. ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారికి చదువులకు ఆటంకం లేకుండా.. అటు జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన ప్రావీణ్యం నేర్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మన ప్రాంతంలో ఉన్న భౌగోళిక పరిస్థితులతో పాటు.. మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వాలని అప్రమత్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న కోచ్లను రప్పించాలని, అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోవాలని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీల్లో విజయం సాధించిన వారికి ఎంత ప్రోత్సాహకం అందించాలి, ఎవరికి ఉద్యోగం ఇవ్వాలి.. అనే మార్గదర్శకాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. మూసాయిదాకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజంటేషన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు మార్పులు చేర్పులను సూచించారు.



# అమ్మవారిని దర్శించుకోండి ప్రత్యేక పూజలు నిర్వహించిన రావుల శేషగిరి





**నవభూమి/కుత్బుల్లాపూర్,** గాజులు రామారం దేవేందర్ నగర్ నరసింహా బస్తి చివరి వీధి నవరాత్రి దుర్గ పూజ లో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి గారి సతీమణి ఉదయ్ బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వావ్ కలర్స్ ప్రారంభోత్సవం

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**శుక్రవారం రోజు బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఓ ఎస్ కాలనీ రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వావ్ కలర్స్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజిరెడ్డి, శంకరయ్య గౌడ్,రఘు రామ్ నేత, శరత్ కుమార్, పవన్ రెడ్డి, పాల్గొన్నారు








# కేటీఆర్,హరీశ్,సబితా వ్యాఖ్యలను ఖండించిన మాజీ మంత్రి మహేందర్ రెడ్డి



**హైదరాబాద్ , అక్టోబర్ 4, నవభూమి ప్రతినిధి-** నా ఫాంహౌస్ పై కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాను నా ఫాంహౌస్ నిబంధనల ప్రకారమే ఉంది...నా ఫాంహౌస్ అక్రమమే అయితే నేనే దగ్గర ఉండి కూల్చివేత. నా ఫాంహౌస్ 20 ఏండ్ల కింద కట్టినది..కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి దగ్గర ఆధారాలు ఉంటే చూపించాలి. ఆధారాలతో వాళ్లు వస్తె అందరం కలిసి కూల్చుదాం. బఫర్,లో నా ఫాంహౌస్ లేదు..అన్ని నిబంధనలు చూసిన తరువాతే కట్టినం. 111 స్టేట్ పరిధిలో లేదు...సుప్రింకోర్టు పరిధిలో ఉంది. నా ఫాంహౌస్ పై అధికారులతో సర్వే చేయించాం. నాకు ఇప్పటి వరకు అధికారుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్ నిబంధనల ప్రకారమే ఉందా లేదా అనేది నాకు తెల్వదు. సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిది పక్క పక్కనే ఉన్నాయి...అవి అక్రమమా? సక్రమమా? అనేది తెలీదు. అప్పట్లో నిబంధనల ప్రకారం గ్రామ పంచాయితీ అనుమతితో అందరం కట్టుకున్నాం. గ్రామ పంచాయితీ అనుమతి చెల్లదు అంటే...అది అందరికీ వర్తిస్తుంది కదా!.

# సికింద్రాబాద్లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**ఖైరతాబాద్ అక్టోబరు 4 (నవభూమి ప్రతినిధి),** సికింద్రాబాద్లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా గజలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోటనీలిమ అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం మహంకాళి దేవాలయంలో సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోట నీలిమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమైన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్లో 'డిజైన్ డెమోక్రసీ' ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి-** ఎంతగానో ఎదురుచూస్తున్న డిజైన్ ఫెస్టివల్ 'డిజైన్ డెమోక్రసీ 2024' హైదరాబాద్లో ప్రారంభమైంది. నగరంలోని హైటెక్స్లో ప్రారంభమైన ఈ ప్రదర్శన అక్టోబర్ 4 నుండి 7వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కొనసాగనుంది. తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్తో కలిసి బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ఫిక్కీ ఫ్లో మాజీ చైర్పర్సన్ పింకీ రెడ్డి, డిజైన్ డెమోక్రసీ వ్యవస్థాపకులు పల్లికా శ్రీవాస్తవ్, శైలజా పట్వారీ ప్రారంభించారు

# హైదరాబాద్లో జరిగిన సిఎం స్పోర్ట్స్ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమం

## ■ కార్యక్రమంలో మెరిసిన ఎన్సిసి క్యాడెట్లు

**ఖైరతాబాద్ అక్టోబరు 4 (నవభూమి ప్రతినిధి),** ముఖ్యమంత్రి స్పోర్ట్స్ కప్ ప్రారంభోత్సవ కార్యక్రమం 2024 , అక్టోబర్ 03 న ఎల్ బి స్టేడియంలో జరిగింది. రాజకీయ, బ్యూరోక్రసీ సైనిక రంగానికి చెందిన ప్రముఖులతో పాటు సుమారు ఐదు వేల మంది ఈ వేడుకలకు హాజరయ్యారు. ఎన్సిసికి చెందిన విశిష్ట సైనికాధికారులు ఎయిర్ సిఎమ్డిఈ విఎం రెడ్డి, డిడిజి, కల్నల్ సమీర్ శర్మ, డైరెక్టర్ కల్నల్ సచిన్ నింబాల్కర్, కెసి, కల్నల్ అనిల్, కల్నల్ వెంకటేష్, లెఫ్టినెంట్ కల్నల్ శరత్ మేజర్ అంకిత్ పాల్గొనటం తో పాటుగా యువతను ప్రేరేపించారు. ఎన్సిసికి చెందిన దాదాపు 150 మంది క్యాడెట్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అద్భుతమైన ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యమంత్రికి స్వాగతం పలికి ఎన్సీసీ క్యాడెట్ బ్యాండ్ బృందం ఆద్యంతం మంత్రముగ్ధులను చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది.బ్యాండ్ యొక్క ప్రదర్శన అసాధారణమైనది, వారి రిథమిక్ కోఆర్డినేషన్ క్రమశిక్షణతో కూడిన ఎగ్జిక్యూషన్ కార్యక్రమంయొక్కప్రాముఖ్యతనుపెంపొందించడంతోపాటు శాశ్వతమైన ముద్రను మిగిల్చింది. 17 మంది ఎన్సిసి క్యాడెట్ల బృందం "ఏక్ సూరిలి ఆశా హే" అనే సమూహ గీతాన్ని శ్రావ్యంగా ఆలపించింది, తర్వాత ప్రదర్శించిన బృంద నృత్యం మరింత మెరుగ్గా ఉంది. కృష్ణ లీలాలో కూచిపూడి ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఎఐటిఎస్సి 2024లో క్యాడెట్ల అత్యద్భుతమైన ప్రదర్శనకు ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు, వారి అంకితభావం, క్రమశిక్షణ పోటీతత్వ స్ఫూర్తిని ప్రశంసించారు. ఎఐటిఎస్సి 2024లో భాగమైన ఎయిర్ సిఎండిఈ విఎం రెడ్డి, డిడిజి, కల్నల్ సమీర్ శర్మ, దిర్ ఎన్సిసి క్యాడెట్లకు సిఎం అవార్డును అందించడం గర్వించదగిన ఘట్టం, ముఖ్యమంత్రి డిడిజి ఎన్సిసి క్యాడెట్లను అభినందించారు.










# రుణమాఫీపై ముఖ్యమంత్రివన్నీ డొల్ల మాటలే



**హైదరాబాద్ అక్డోబర్ల 4 :(నవభూమి ప్రతినిధి)-** రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. వందశాతం పూర్తి చేస్తామని చెప్పిన మాటలన్నీ అబద్దాలే అంటూ వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీపై మరోసారి ఎక్స్ వేదికగా కేటీఆర్ విరుచుకుపడ్డారు. రుణమాఫీపై వ్యవసాయ మంత్రి ప్రకటనతో బండారం బయటపడిందంటూ విరుచుకుపడ్డారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలన్నీ డొల్లమాటలే అని అన్నారు. అధికారికంగా 20 లక్షల మంది రైతులకు అన్యాయం జరిగితే అనధికారికంగా ఇంకెంతమంది రైతులు ఉన్నారో అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ట్వీట్– 20 లక్షల మందికి రుణమాఫీ కానే కాలేదన్న వ్యవసాయ మంత్రి ప్రకటనతో సీఎం బండారం మరోసారి బట్టబయలైందన్నారు. వందశాతం రుణమాఫీ పూర్తిచేశామని విర్రవీగిన ముఖ్యమంత్రివన్నీ డొల్లమాటలేనని ఇంకోసారి తేలిపోయిందని విమర్శించారు. ఓవైపు డిసెంబర్ 9న ఏకకాలంలో చేస్తామని దగా చేసి.. మరోవైపు 10 నెలలైనా 20 లక్షల మందికి మోసం చేశారన్నారు. 2 లక్షల రుణమాఫీ పూర్తయిపోయిందన్న సన్నాసి మాటలు నయవంచన కాక మరేంటి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారిక లెక్కల ప్రకారమే 20 లక్షల అన్నదాతలకు అన్యాయం జరిగితే అనధికారికంగా రుణమాఫీ కాని రైతులందరో అని అన్నారు. చేస్తామన్న రుణమాఫీ ఇప్పటికీ పూర్తి చేయలేదని.. ఇవ్వాల్సిన రైతుబంధు సీజన్ ముగిసినా ఇయ్యలేదన్నారు. రాబంధుల ప్రభుత్వం ఉండి రైతులకు ఏం లాభం రేవంత్ చేతకానితనం.. అన్నదాతలకు కోలుకోలేని శాపం అంటూ కేటీఆర్ పోస్టు చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పేదల పొట్ట కొడుతోందని కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆంధ్రజ్యోతి కథనాలను ఎక్స్లో షేర్ చేశారు. పేదల గుండెలు ఆగుతున్నా.. కాంగ్రెస్ ధనదాహం తీరట్లేదని అన్నారు. "ఆగుతున్న గుండెలు - విడిపోతున్న కుటుంబాలు, అయినా తగ్గని సర్కార్ దాహం. కలల సౌధం ఖరీదు అక్షరాల 25 వేలు. కష్టపడి పస్తులుండి పైసా పైసా కూడేసి, బ్యాంకు నుండి అప్పు తెచ్చి కట్టిన గుడును కూల్చుతారని భయంతో పోతున్న ప్రాణాలు. 16 కాదు 18 మంది అయినా సరే ఒకే ఇంట్లో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి కుటుంబాల్లో చిచ్చులు పెట్టిన మూర్ఖుడు రేవంత్ రెడ్డి. ఇండ్లు ఖాళీ చేస్తే డబుల్ బెడ్ రూమ్తో పాటు రూ. 25 వేల పారితోషకం అంటూ అధికారుల వెకిలి ఆఫర్లు. కోటి ఆశలతో లక్షలు, కోట్లు వెచ్చించి కట్టుకున్న ఇండ్లకు రూ. 25 వేలా. రేవంత్ తన అన్న ఇంటికి, తన మంత్రుల ఇంటికి రూ. 25 వేలు కాదు రూ. 50 వేలు ఇచ్చి కూల్చమంటారా ఒకసారి అడుగు. ఇళ్లు పోతున్నాయి అనే భయంతో బుచ్చమ్మ, కుమారన్న ప్రాణాలు పోయాయి. నీ ధన దాహానికి, నీ స్కాములకు ఇంకా ఎన్ని ప్రాణాలు బలితీసుకుంటావో చెప్పు"అని కేటీఆర్ రేవంత్ను ప్రశ్నించారు.

# విశ్వశాంతిలో బతుకమ్మ సంబరాలు పూల పండుగ

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 4 :** తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలను ప్రతిభంబించే బతుకమ్మ సంబరాలు శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా జరిగాయి. మహిళా టీచర్లు, బాలికలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను శోభాయ మానంగా తయారు చేశారు. వాటికి గౌరీ పూజ అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ లయ బద్ధంగా కోలాట నృత్యం చేశారు. ఒక్కేసి పువ్వేసి చందమామ...బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల.... తదితర బతుకమ్మ విశిష్టతను తెలిపే పాటలు ఆలోచింపజేశాయి. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పూలను దేవునితో సమానంగా చూసే సంస్కృతి మనదన్నారు. అందుకే బతుకమ్మ వేడుకలకు పూల పండుగ, మహిళల పండుగ గా ప్రసిద్ధికెక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు బతుకమ్మ వేడుకల్లో భాగంగా నిర్వహించిన.

# బీఆర్ఎస్ నాయకుల కబ్జాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలి: సహకరించిన ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయాలి

## బిజెపి నాయకులు ఆకుల సతీష్ డిమాండ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4:(నవభూమి ప్రతినిధి)** ఫేక్ డాక్యుమెంట్ , అక్రమ ఆయుధం కేసులో ముద్దాయి అయినా బిఆర్ ఎస్ నరేష్ మల్లంపేటలో కెవిఆర్ లేఅవుట్ పార్కులకు కబ్జా, కుత్బుల్లాపూర్ లో ఎమ్మెల్యే అనుచరురాలు పద్మక్క కబ్జాలు తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్. మొత్తం మీద టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అనుచరులు కుత్బుల్లాపూర్ లో కబ్జాలే కాకుండా ఆక్రమణలు అక్రమ రిజిస్ట్రేషన్ లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారి అనుచరులపైనే కాకుండా సహకరించిన ఈ ప్రజా ప్రతినిధులపై కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని డిమాండ్

# త్రిపుర సుందరి అవతారం ఎత్తిన అమ్మవారిని దర్శించుకున్న ఆలయం ధర్మకర్త కొలను తేజా శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 4: (నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ లోని వెలసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు గా అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు అవతారాన్ని అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త శ్రీ తేజ శ్రీనివాస్ రెడ్డి గార్లు సతీసమేతంగాలి ఆలయానికి వెళ్లి బాలా త్రిపుర సుందరి గా అవతారం ఎత్తిన అమ్మవారిని దర్శించుకొని అనుగ్రహం పొందడం జరిగింది

# ఇంటలిజెన్స్ విభాగం అధిపతి బి. శివధర్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ బి. వెంకటేశ్వర్లు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 04, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ఇంటలిజెన్స్ విభాగం అధిపతి(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శివదర్ రెడ్డి ని గురువారం ఆయన కార్యాలయం లో సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టపాసుల గోదాముపై టాస్క్‌ఫోర్స్ దాడి.. రూ.15లక్షల విలువైన క్రాకర్స్ సీజ్

**హైదరాబాద్ నవభూమి-** బేగంబజార్‌లోని ఓ టపాసుల గోదాముపై మధ్య మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. దీపావళి పండుగ కోసం బేగంబజార్‌కు చెందిన ఓ వ్యాపారి అక్రమంగా తన గోదాములో క్రాకర్స్ నిల్వ చేశాడు. విశ్వసనీయ సమాచారంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.15లక్షల విలువైన క్రాకర్స్ సీజ్ చేశారు. బేగంబజార్ ప్రాంతానికి చెందిన శ్యామ్ యాదవ్ అనే వ్యాపారి ఏటా దీపావళికి ముందు.. ఇతర ప్రాంతాల నుంచి క్రకర్స్ తీసుకువచ్చి తన గోదాములలో నిల్వ చేసి విక్రయించేవాడు. సదరు వ్యాపారి నిల్వచేసిన క్రాకర్స్‌కు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు తేల్చారు. తదుపరి విచారణ నిమిత్తం.. స్వాధీనం చేసుకున్న టపాసులు, ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బేగంబజార్ పోలీసులకు అప్పగించారు.

# ఇళ్ల స్థలాల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నా యూనియన్ నమ్మదు

- టిడబ్ల్యూ జేడీఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,
- జర్నలిస్టుల విషయాన్ని చైర్మన్‌కు అప్పగించడం సరైంది కాదు
- సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేయాలి
- గత ప్రభుత్వంలో తప్పులు ఈ ప్రభుత్వంలో జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సిందే




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 4:(నవభూమి ప్రతినిధి)** ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి చైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారంలోని అంబేద్కర్ భవన్ లోజరిగినటీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయిసమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్తదితరులుప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు చైర్మన్ కు బు సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని, సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, ప్రధాన కార్యదర్శి పి.శంకర్, కోశాధికారి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి శివ కుమార్, డప్పు రామస్వామి, సంజీవ్ కుమార్, కుమార్, నాగరాజు, నామమోహన్, కావాలి మోహన్, వీరేష్ ముదిరాజ్, మంజుల రెడ్డి, బాలరాజ్, దుర్గారావు, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి పాల్గొన్నారు.





# విశ్వనగరం స్వచ్ఛతకు తాళాలు వేశారు




**హైదరాబాద్ నవభూమి-** ప్రజల చేత.. ప్రజల కోసం.. ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వాలకు ముందు చూపు లేక పోవడంతో.. ప్రజలు పడుతున్న అవస్థలన్నీ ఇన్నీ కావు. గద్దెనెక్కిన పాలకా గణం. ప్రజా సంక్షేమం కోసం అంటూ తీసుకుంటున్న పలు నిర్ణయాలు అభాసుపాలవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే.. ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న నగదు బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. అందుకు అత్యుత్తమ ఉదాహరణ విశ్వ నగరం హైదరాబాద్. గద్దెనెక్కే వరకు విశ్వనగరాన్ని న్యూయార్క్ చేస్తాం, డల్లాస్ చేస్తాం, సింగపూర్ చేస్తాం, మారిషస్ చేస్తామంటూ వివిధ రాజకీయ పార్టీల నేతలు ఎన్నికల వేళ.. పలు ప్రకటనల ద్వారా ఉదరగొడుతున్నారు. ఇక ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. ప్రచారంలో గుంపగుత్తగా ఇచ్చిన హామీలను నేతలు గాలికొదిలేస్తున్నారన్నది సుస్పష్టం. విశ్వనగరంలో హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) పరిధిలో 150 డివిజన్లు ఉన్నాయి. ఆయా డివిజన్ల పరిధిలో మహిళల కోసం కోట్లాది రూపాయిల ప్రజా ధనం వెచ్చించి మరుగుదొడ్లను జీహెచ్ఎంసీ నిర్మించింది. అయితే ఆ మరుగుదొడ్లకు ప్రస్తుతం తాళాలు దర్శనమిస్తున్నాయి. దీంతో నగరంలో మహిళలు కోసం కోట్లాది రూపాయిల ప్రజా ధనాన్ని వినియోగించి నిర్మించిన మరుగుదొడ్లకు ప్రస్తుతం తాళమనే గ్రహణం పట్టిందని సగటు నగర జీవి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే ఎన్నికల హామీల్లో భాగంగా గత ప్రభుత్వ పాలకులు అయితేనేమీ, ప్రస్తుత పాలకులు అయితేనేమీ.. వివిధ పథకాలను ఉచితాల పేరుతో పప్పు బెల్లాల్లాగా పంచి పెడుతున్నారు. అందుకు గత ప్రభుత్వ హాయంలో ప్రస్తుత హయాంలో ఏ మాత్రం తీసుపోని పథకాలును అమలు చేస్తున్నారు. ఈ తరహా పథకాలతో ప్రభుత్వ ఖాజానా కాస్తా.. ఖాళీ ఖజానాగా దర్శనమిస్తుంది. దీంతో మెయింటెనెన్స్ చేసేందుకు ప్రభుత్వం వద్ద నిధులు లేవు. ఇప్పటికే విశ్వనగరంలోని వివిధ ప్రాంతాల్లో వీధి దీపాలు సైతం వెలగడం లేదు. ఇంకా సోదాహరణా చెప్పాలంటే.. ఇటీవల హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతంలో రాత్రుళ్లు వీధి దీపాలు వెలగడం లేదంటూ కేంద్రమంత్రికి నగర వాసులు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి.. అక్కడికే జీహెచ్ఎంసీ ఉన్నధికారులను పిలిపించి మాట్లాడారు. జీహెచ్ఎంసీ వద్ద నిధులు లేవని సదరు ఉన్నతాధికారులు.. కేంద్ర మంత్రికి స్పష్టం చేశారు. దీంతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా తడబడిన.. సదరు ప్రాంతంలో లైట్లు వెలగాలంటూ వారిని ఆదేశించారు.

# ప్రభుత్వ స్పోర్ట్స్ రివ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, అక్టోబర్ 4, నవభూమి ప్రతినిధి-** ప్రభుత్వ స్పోర్ట్స్ రివ్యూ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . గచ్చిబౌలి స్టేడియంలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ . యంగ్ ఇండియా అకాడమీ ఏర్పాటు. హైదరాబాద్ లో ఉన్న అన్ని ప్రధాన స్టేడియాలను ఒకే హబ్ గా తీర్చిదిద్దాలి. స్కిల్ యూనివర్సిటీ బోర్డు తరహా లో స్పోర్ట్స్ బోర్డు ఏర్పాటు చేయాలి. క్రీడల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలపైన అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలి. 2036 ఒలింపిక్స్ నుంచి ద్రుష్టి లో ఉంచుకుని పాలసీ సిద్ధం చేయాలి.

# కౌన్సిలర్ శంకర్ నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 4:(నవభూమి ప్రతినిధి)** యోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 27 వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ తల్లి కొర్ర లక్ష్మీ భాయి ఇటీవల మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్ళి లక్ష్మి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు .. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభుతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ మోహన్ నాయక్, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, సంజీవ్, వినోద్, ప్రవీణ్ నాయక్, హనుమంత్ నాయక్, కుమార్ నాయక్, దశరథ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వండి - కుక్కలను వెంటనే పట్టిస్తా









**కుత్బుల్లాపూర్ , అక్డోబర్గ 4 :(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ లోని నాగులూరు, దోమ్మర పోచంపల్లి లోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ దగ్గర వున్న 12 వీధి కుక్కలను, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు బ్లూ కాస్ సొసైటీ వారికి పట్టించడం జరిగింది, ఆ కుక్కలకు పిల్లలు పుట్టకుండా స్టెరైజేషన్ చేయటం, యాంటీ రేబిస్ టీకా వేయించడం జరుగుతుందని వివరించారు, అదేవిధంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలో, వీధి కుక్కలు ఎక్కడన్నా వెంటనే మా మున్సిపల్ నెంబర్ కు 9542715377, 88853 43470 ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన ఎడల వెంటనే వాటిని తీసుకెళ్లి బ్లూ క్రాస్ సొసైటీ కి అప్పగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు, కుక్కలు ఆహారం, మంచినీరు అందని యెడల వింతగా ప్రవర్తిస్తాయని, జంతు ప్రేమికులు ఎవరైనా వాటికి ఆహారం అందించాలంటే జనసంచారం లేని ప్రదేశంలో ముఖ్యంగా చిన్నపిల్లలు తిరగని ప్లేసులలో వాటికి ఆహారము మంచినీళ్లు ఇవ్వాలని సూచించారు, ప్రస్తుతం అన్ని స్కూళ్లలో పిల్లలకు వీధి కుక్కల పైన అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు,

# పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అభినందన సన్మాన సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)** పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో పిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి నిజామాబాద్ కి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ కి అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షి , మంత్రులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,కొండా సురేఖ ,ఎంపీలు సురేష్ షెట్కార్ ,అనిల్ కుమార్ యాదవ్ ,ఎమ్మెల్యేలు ,సీనియర్ నాయకులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు





# హైడ్రాపై అఖిలపక్ష సమావేశ ఏర్పాటును స్వాగతిస్తున్నాం



**హైదరాబాద్ అక్డోబర్గ 4 :(నవభూమి ప్రతినిధి)-** హైడ్రాపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అయితే అఖిలపక్ష సమావేశానికి పిలుస్తామని ముఖ్యమంత్రి చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైడ్రాపై అఖిలపక్ష సమావేశం.. ముందే పెట్టి ఉంటే బుచ్చమ్మ చనిపోయేది కాదని తెలిపారు. నల్లచెరువులో బీఆర్ఎస్ నేతల ఆక్రమణలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చేసినవి ఆరోపణలు మాత్రమేనని.. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... నల్ల చెరువు చుట్టూ బీఆర్ఎస్ హయాంలో కట్ట కట్టామని తెలిపారు. రైతులు కోర్టుకు వెళ్లడంతో జీహెచ్ఎంసీ అధికారులు కట్టను తొలగించారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చెరువులు ఆక్రమిస్తే అధికారం కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల్లో ఉంది విచారణ చేసుకోవాలని రేవంత్ రెడ్డికి సూచించారు. కాజాకుంటలో ఇద్దరు జడ్జీలకు ఏపార్టీ నేతలు భూములు అమ్మారో సీఎం రేవంత్‌రెడ్డి విచారణ చేయించాలని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఒప్పించి వారి ఇళ్లను ఖాళీ చేయించాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మరిచిపోవద్దని అన్నారు. చెరువులు ఎవరు కబ్జా చేశారో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి బీజేపీ హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. హైడ్రా భాదితులకు అండగా బీజేపీ నుంచి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఒక్కరూ మాత్రమే మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు.

# కొత్త తరహా మోసం, రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్ అక్డోబర్గ 4 :(నవభూమి ప్రతినిధి)-** సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ క్రైం పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వీరిలో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. మరోసారి భాగ్యనగరంలో ఓ బాధితుడు వీరి వలలో పడ్డాడు. వారు ఎక్కడి నుంచో ఫేక్ ఖాతాలు సృష్టించి అమాయకుడిని బెదిరించి భారీగా నగదును స్వాహా చేశారు. బాధితుడు మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు అసలు విషయం చెప్పాడు. పోలీసులకు మోసపోయిన విషయం చెప్పడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. వివారాల్లోకివెళ్తే.. తాజాగా హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వాట్సాప్ కాల్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు బాధితుడిని మోసం చేశారు.. బాధితుడి దగ్గరి నుంచి పదికోట్ల అరవై లక్షల రూపాయలకు పైగా సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. హైదరాబాద్‌కు చెందిన వృద్ధుడు(73) తనకు ఎలాంటి సంతానం లేకపోవడంతో డబ్బునంతా బ్యాంకులో జమ చేసుకున్నాడు. అయితే ఈ ఏడాది జూలై 8న ఆ వృద్ధుడికి సైబర్ మోసగాళ్లు వాట్సాప్ కాల్ చేసి, ముంబైలో వృద్ధుడి పేరు మీద ఒక బ్యాంకు అకౌంట్ తెరిచారని, దాని మీద మనీలాండరింగ్ జరిగిందని బాధితుడిని భయపెట్టారు. అంతేకాకుండా వాట్సాప్‌లో ఈడీ, ఐటీ విభాగాల పేరిట కొన్ని లేఖలు కూడా పంపించారు. తనకు ఈ మనీలాండరింగ్‌కి సంబంధం లేకుండా చేయాలంటే తాము చెప్పినట్టు వినాలని వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు భయపెట్టారు. మనీలాండరింగ్‌కి తనకు సంబంధం లేదని తేలాలంటే ఆయన ఖాతాల్లోని నగదును, అలానే హిందూ వివాహచట్టం ప్రకారం తన భార్య పేరిట ఉన్న ఖాతాలోని డబ్బును కూడా తమకు పంపాలని సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు గురిచేశారు.. ఈ నేరంతో మీ డబ్బుకు సంబంధం లేదని మా దర్యాప్తులో తేలితే మూడే రోజుల్లో మీ డబ్బు తిరిగి ఇచ్చేస్తామని, అవసరమైతే మేమే కోర్టుకు హాజరవుతామని నమ్మించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే 3 నుంచి7 ఏళ్ల శిక్ష తప్పదని, లేకపోతే పోలీసులు అరెస్ట్ చేస్తారని వృద్ధుడిని భయపెట్టారు. దీంతో గత జూలై 8 వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 11 విడతలుగా బాధితుడి ఖాతాల్లోని మొత్తం రూ.పది కోట్ల అరవై లక్షలకు పైగా నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి వృద్ధుడు పంపించాడు.

## ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుందిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ కు చెందిన టి.వెంకటేశ్వర్లు, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లికి చెందిన ఎన్.లక్ష్మీనారాయణ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి టి.వెంకటేశ్వర్లు తండ్రి టీ బాలేశ్వరయ్య (రూ. 1,10,000/-), ఎన్.లక్ష్మీనారాయణ తండ్రి ఎన్. వీర రాజు (రూ. 2,75,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికిసీఎంసహాయనిధిభరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పడాల మనోజ, సీనియర్ నాయకులు శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ :( నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ కు చెందిన టి.వెంకటేశ్వర్లు, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిదూల పల్లికిచెందినఎన్. లక్ష్మీనారాయణ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి టి.వెంకటేశ్వర్లు తండ్రి టీ బాలేశ్వరయ్య (1,10,000/-), ఎన్.లక్ష్మీనారాయణ తండ్రి ఎన్. వీర రాజు (2,75,000/-) లకు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## కుత్బుల్లాపూర్‌లో ఆగ్రా మిఠాయి వాలా ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి వివేకానంద్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో రామ్ విలాస్, రాహుల్, రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఆగ్రా మిఠాయి వాలా" స్వీట్ హౌస్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, కార్పొరేటర్ రావుల శేషగిరి గార్లు ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ "అంగూరి పేట" వంటి మిఠాయి రుచులను కుత్బుల్లాపూర్ ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన "ఆగ్రా మిఠాయి వాలా" వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, సుధాకర్ గౌడ్, ఆటో బలరాం, యేసు, నదీం రాయ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, రాములు యాదవ్, కుంటి మల్లేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: శంభీపూర్ రాజ్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ (నవభూమి ప్రతినిధి)-** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవలకు అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు





## గౌడ సంక్షేమ సంఘానికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ :( నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కూన రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కుత్బుల్లాపూర్ గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీరాములు గౌడ్, మద్దెల జైరాజ్ గౌడ్, కూన సుధాకర్ గౌడ్, బాస్పల్లి వ్యాస్ గౌడ్ , కూన శ్రవణ్ గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్ , మద్దెల మధు గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.








## 27న ఎమ్మెల్యే కూతురు వివాహానికి కేసీఆర్‌ను ఆహ్వానించిన రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన ఏకైక కుమార్తె శ్రేయ రెడ్డి, ఆదిత్య రెడ్డిల వివాహానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఏకైక పత్రిక అయినా అయినా శ్రేయా రెడ్డి వివాహం ఈనెల 27న నిర్వహిస్తున్న సందర్భంగా కెసిఆర్ ను ప్రత్యేకంగా కలిసి తప్పకుండా హాజరు కావాలని మాజీ మంత్రి మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి సతీమణీ మమత రెడ్డిలు కోరారు.

